


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

గురువారం 22 జనవరి 2026 - పేజీలు 9


## శంకర్ విలాస్ ఆర్ఓబీ నిర్మాణానికి

# ప్రతి ఒక్కరూ సహకరించాలి

**భవన యజమానుల సమావేశంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర**

**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** శంకర్ విలాస్ ఆర్ఓబీ పనులు పనుల వేగావంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, స్థలాలు లేదా భవనాలు కోల్పోతున్న ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం టిడిఆర్ బాండ్లు, నష్ట పరిహారం అందిస్తామని నగర



> శంకర్ విలాస్ వంతెన నిర్మాణం వలన ఏ ఒక్కరికీ నష్టం కల్గకూడదని, ఎవరిని ఇబ్బంది పెట్టకూడదనే తమ లక్ష్యమన్నారు మేయర్. పనుల్లో భాగంగా ఇప్పటికే పిల్లర్ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రజల సౌకర్యం దృష్ట్యా వంతెన పనులు వేగంగా జరిగేలా కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు.

2 లో

## ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ

# ఏర్పాట్లు పరిశీలన

**ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల పురుష అభ్యర్థులకు అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ**



**ఫిబ్రవరిలో 17వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ర్యాలీ జరుగుతుందన్నారు ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ రజత్ సువర్ణ. అభ్యర్థులు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లరికల్, స్టోర్ కీపర్, ట్రేడ్స్ మెన్ తదితర విభాగాలలో 10వ తరగతి, 8వ తరగతి విభాగాలలో అగ్నివీర్ రిక్రూట్మెంట్ జరుగుతుందన్నారు.**

**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 17వ తేదీ నుంచి 27వ తేదీ వరకు గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరగనున్న ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ ఏర్పాట్లను ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ రజత్ సువర్ణతో కలసి జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు

2 లో

# జిల్లాలో సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించాలి

**పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లాలో సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా జిల్లా ఇంటర్మీడియట్, సంబంధిత శాఖల అధికారు లను ఆదేశించారు. జిల్లాలోని ఈనెల ఇంటర్మీడి యట్ థియరీ పరీక్షలు 23న ప్రారం భమై మార్చి 24 వరకు, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నామని తెలిపారు.ఇంటర్మీడియట్ పరీక్షల సమన్వయ సమావేశంలో బుధవారం పరీక్షల సన్నద్ధత నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలకు సంబం ధించి కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ స్టోరేజ్ సెంటర్, పేపర్ల పంపిణీ విషయంలో పోలీసుల ప్రతిష్ట బందో బస్తు మధ్య ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవా లని, పరిక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని సంబంధిత శాఖలతో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు రెవెన్యూ శాఖ డీ.టీ స్థాయి అధికారి , పోలీస్ శాఖ లో ఏ.ఎస్.ఐ స్థాయి అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులను మూడు టీంలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు, వేసవి దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ముందస్తు అవరోధాలు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ, మున్సిపల్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షలను దృష్టిలో ఉంచు కొని విద్యార్థులకు ఆర్టీసీ, విద్యుత్ సౌకర్యం అందుబాటులో ఉంచాలని ఆయా అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సమస్యాత్మక ప్రత్యేక పోలీసు బందోబస్తు ను ఏర్పాటు చేయాలని

మిగతా 2 లో..



## తెనాలికి రాష్ట్రంలోనే

# ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు కృషి

**రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల**

**తెనాలి, మేజర్ న్యూస్:** తెనాలికి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తేచ్చేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల

2 లో

## ఉత్కంఠ భరితంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్-4

# ఫైనల్ మ్యాచ్



- మంగళగిరి ప్రీమియర్ లీగ్ విజేతగా వల్లభనేని వెంకటరావు యూత్ జట్టు
- విజేతలకు బహుమతులు అందజేసిన భారత మాజీ క్రికెటర్ వెంకటపతిరాజు, మంత్రులు, ఎమ్మెల్యేలు
- ప్రథమ బహుమతి రూ. 3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ. 2 లక్షలు, తృతీయ బహుమతి రూ. లక్ష నగదు ప్రోత్సాహం
- మొత్తంగా విజేతలకు రూ. 10 లక్షల విలువైన బహుమతులు, నగదు ప్రోత్సాహకాలు ప్రదానం






**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ సిజన్-4 పోటీలలో వల్లభనేని వెంకటరావు యూత్ జట్టు విజేతగా నిలిచింది. సీకే వారియర్స్ వర్సెస్ వల్లభనేని వెంకటరావు యూత్ జట్ల మధ్య ఎంతో ఉత్కంత భరితంగా జరిగిన

# ఉత్కంఠ భరితంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 ఫైనల్ మ్యాచ్






మొదటి పేజీ తరువాయి

ఫైనల్ మ్యాచ్‌లో వల్లభనేని వెంకటరావు యూత్ జట్టు 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, కాకర్ల సురేష్ ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకోని జాతీయ గీతాలాపనతో ఫైనల్ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఫైనల్ మ్యాచ్ ను తిలకించిన అనంతరం గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. పోటీలను అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను భారత మాజీ క్రికెటర్ వెంకటపతిరాజు, ఎంపీ సానా సతీష్, మంత్రులు అనగాని సత్యప్రసాద్, వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, ఎం.ఎస్ రాజు, కాకర్ల సురేష్, ముత్తుమల అశోక్ రెడ్డి, శాప్ ఛైర్మన్ రవినాయుడు అభినందించారు. ఫైనల్ మ్యాచ్ లో 50 పరుగులు చేసిన అశోక్ కుమార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ను గెలుచుకున్నారు. తృతీయ స్థానం కొరకు మురళీ లెవెన్ పార్క్ రోడ్ వర్సెస్ తోటాద్రి గ్లాడియేటర్స్ జట్టుల మధ్య జరిగిన మ్యాచ్ లో తోటాద్రి గ్లాడియేటర్స్ జట్టు విజయం సాధించింది. 23 బంతుల్లో 43 పరుగులు చేసిన షాలెమ్ రాజు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్నారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించాయి. ప్రతి మ్యాచ్?ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం నిరాంతరయంగా అందించడం జరిగింది. ప్రీమియర్ లీగ్ సీజన్–4 పోటీలలో విజేతగా నిలిచిన వల్లభనేని వెంకటరావు యూత్ జట్టుకు రూ.3 లక్షల నగదు బహుమతిని మంగళాద్రి డెవెలపర్స్ వారు సహకారంతో మాజీ క్రికెటర్ వెంకటపతిరాజు చేతుల మీదుగా అందజేశారు. ద్వితీయ స్థానంలో నిలిచిన సీకే వారియర్స్ జట్టుకు రూ.2 లక్షల నగదు బహుమతిని మంచికలపూడి వైష్ణవి సహకారంతో ఎంపీ సానా సతీష్ చేతుల మీదుగా, తృతీయ స్థానంలో నిలిచిన తోటాద్రి గ్లాడియేటర్స్ జట్టుకు రూ.లక్ష నగదు బహుమతిని వెలగపూడి కిషోర్ సహకారంతో మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కింద రూ.3 వేల నగదును జవ్వాది కిరణ్ చందు సహకారంతో టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి అందజేశారు. ప్రతి మ్యాచ్ లో టాస్ విన్నర్?కు సిల్వర్ కాయిన్ ను, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ ను రేవతి జ్యూయలరీ వారి సహకారంతో అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన అశోక్ కుమార్‌కు ఎలక్ట్రానిక్ బైక్ ను వల్లభనేని భార్గవ్ సహకారంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన షాలెమ్ రాజుకు రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్ సహకారంతో ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు చేతుల మీదుగా అందజేశారు. బౌలర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన సోమేశ్వరరావుకు రూ.25 వేలుతో పాటు బై సైకిల్ ను గుత్తా కిషోర్ సహకారంతో ఎమ్మెల్యే ముత్తుమల అశోక్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన వినయ్ కుమార్ కు రూ.25 వేలతో పాటు బైసైకిల్ ను తాడిబోయిన మహేష్ సహకారంతో శాప్ చైర్మన్ రవి నాయుడు చేతుల మీదుగా అందజేశారు, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచిన షాలెమ్ రాజుకు రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ ను షేక్ ఇంతియాజ్? సహకారంతో మాజీ జడ్పీ చైర్మన్ బాపిరాజు చేతుల మీదుగా అందజేశారు. ఫైనల్ మ్యాచ్ లో బౌండరీలు, వికెట్లు తీసిన క్రీడాకారులకు ఏపీఎంఎస్ఐడీసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. అలాగే ఫైనల్ మ్యాచ్ లో 50 పరుగులు చేసిన క్రీడాకారుడు అశోక్ కు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బోగి వినోద్ రూ. 50 వేలు అందజేశారు. ప్రతి సిక్స్ కు రూ.2 వేలు చొప్పున వెలగపూడి కిషోర్, బుల్లా మహేష్ రూ 1000 చొప్పున అందజేశారు. ప్రతి బౌండరీకి రూ. 500 బుల్లా మహేష్, ప్రతి వికెట్ కు రూ 2 వేలు చొప్పున తిరువీధుల సతీష్ అందజేశారు. ఫైనల్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారుడికి రూ. 25 వేలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అందజేయగా, ఫైనల్ మ్యాచ్ లో విజేతగా నిలిచిన జట్టుకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రూ. 25 వేలు అందజేశారు. శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నెల రోజుల పాటు క్రికెట్ టోర్నమెంట్ ను అద్భుతంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇంటర్నెషనల్ స్థాయిలో మంగళగిరి ప్రీమియర్ లీగ్–4 టోర్నమెంట్ ను నిర్వహించారన్నారు. ఓటమి దిశగా ఉన్న మ్యాచ్ ను 50 పరుగులు చేసి గెలుపు దిశగా కృషి చేసిన అశోక్ కుమార్ ను అభినందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు యువత, క్రీడాభిమానులు, ప్రజలు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో సజావుగా ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

పరీక్షలలో మాస్ కాపీ జరక్కుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అందరితో సమన్వయం చేసుకొని, డీ.ఈ.వో తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో మొదటి సంవత్సరం చదువు తున్న విద్యార్థులు 16,594 మంది, రెండవ ఏడాది చదువుతున్న విద్యార్థులు 15,628, ఒకేషనల్ చదువుతున్న విద్యార్థులు 1,146, వోకేషనల్ రెండవ ఏడాది చదువుతున్న విద్యార్థులు 1,008, మొత్తం కలిపి 34,376 మంది విద్యార్థులు, 79 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. 49 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్నారని, ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు1.2.26 నుండి 10.02.26 వరకు, 79 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు 27.01.26 ఉండి 10.02.26 వరకు 16 పరీక్ష కేంద్రాల్లో జరగనున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. ఈకార్యక్రమం లో ఇంటర్మీడి యట్ ఆర్జెడి పద్మ, డి.ఐ.ఈ.ఓ నీలావతి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. రవి, డి ఈ సి సభ్యులు వేణు,రమణ, మున్సిపల్ అధికారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెనాలికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు కృషి

మొదటి పేజీ తరువాయి

వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్ర ప్రాంగణంలోని నియోజకవర్గస్థాయి అభివృద్ధి ప్రణాళిక భవనంలో బుధవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు సమస్యలు, తీసుకోవాల్సిన చర్యలు పై అధికారులతో చర్చించారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ 2047నాటికి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు పనిచేస్తున్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమ విషయంలో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంచే విధంగా ప్రణాళికలు చేపడుతున్నట్లు చెప్పారు. అభివృద్ధి ప్రణాళిక భవనానికి సబ్ కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో రూ. 86 కోట్లతో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని వేసవికాలం నాటికి ఈ పనులు పూర్తవుతాయని అన్నారు. తెనాలి – గుంటూరు, తెనాలి– మంగళగిరి రోడ్ల విస్తరణ పనుల కోసం ఇప్పటికీ రూ. 10 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందని త్వరలో ఆ పనులు కూడా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా తెనాలి పురపాలక సంఘ నూతన కార్యాలయం నిర్మాణం రక్షిత మంచినీటి పథక ప్రక్షాళన, అందరికీ మంచినీటి సరఫరా చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో తెనాలిలో రూ. 26 కోట్ల వ్యయంతో ఆయుష్ హాస్పటల్ నిర్మాణం, జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రూ. 25 కోట్ల వ్యయంతో జిల్లా వైద్యశాల ట్రామా విభాగం మరో మూడు నెలల్లో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. దాంతోపాటు జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో పాడైపోయిన స్కానింగ్ ,ఇతర పరికరాల స్థానంలో కనూతనమైనవి ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి భవనంలో 9 మంది సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగిందని వీరు అభివృద్ధి సంక్షేమానికి సంబంధించిన వివిధ అంశాలపై ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు చర్యలు తీసుకుంటారని అన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శంకర్ విలాస్ ఆర్ఓబీ నిర్మాణానికి

# ప్రతి ఒక్కరూ సహకరించాలి

మొదటి పేజీ తరువాయి

మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో కమిషనర్ కె.మయూర్ అశోక్ తో కలిసి శంకర్ విలాస్ వంతెన నిర్మాణంకు సంబందించి ప్రభావిత భవన యజమానులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వంతెన నిర్మాణంలో భాగంగానే ఆర్ఓబీ నిర్మాణం చేయాలని ప్రభుత్వానికి కౌన్సిల్ తీర్మానం చేసి పంపామని త్వరలో అనుమతులు వచ్చేలా కృషి చేస్తున్నామని తెలిపారు. భవన యజమానులకు అనుమానాలు నివృత్తి చేయడానికి జాయింట్ సర్వే చేయిస్తామని, అందుకు తేదీని తెలపాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ వంతెన నిర్మాణ పనులు గత ఏడాదికి పైగా జరుగుతున్నాయని, ప్రజల నుండి పనులు త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తులు అందుతున్నాయన్నారు. ఇప్పటికే 70 శాతానికి పైగా యజమానులు ఆమోదం తెలిపారని, వారికి నష్ట పరిహారం చెల్లించామని, టిడిఆర్ బాండ్లు ఆన్ లైన్ లో ప్రాసెస్ లో ఉన్నాయని తెలిపారు. మిగిలిన వారు కూడా ముందుకు వస్తే వంతెన పనులు త్వరితగతిన పూర్తి అవుతాయని తెలిపారు. యజమానుల అనుమానాలు నివృత్తి చేసేలా వారితో ప్రత్యేకంగా వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తామన్నారు. కనుక నగరానికి కీలకమైన శంకర్ విలాస్ వంతెన పనుల వేగవంతంకు సహకరించాలని కోరారు. సమావేశంలో సిటి ప్లానర్ రాంబాబు, ఏసిపి రెహ్మాన్, బ్రాడిపేట, అరండల్ పేట భవన యజమానులు పాల్గొన్నారు.

## ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ

# ఏర్పాట్లు పరిశీలన

మొదటి పేజీ తరువాయి

చెందిన పురుష అభ్యర్థులకు నిర్దేశించిన ర్యాలీ అన్నారు. ఏర్పాట్లలో ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా, సక్రమంగా చేయాలన్నారు. ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ రజత్ సువర్ణ మాట్లాడుతూ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వివిధ దశలలో జరుగుతుందని చెప్పారు. మొదటగా నాగార్జున విశ్వవిద్యాలయంలో గల సింథటిక్ ట్రాక్ పై 1.60 కిలో మీటర్ల పరుగు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు స్పైక్ షూ లేదా కనీసం సాధారణ షూ ధరించడం మంచిదని కోరారు. తరువాత శారీరక పరీక్షలలో భాగంగా పుల్ అప్స్, జిగ్ జాగ్, 9 అడుగుల లాంగ్ జంప్ తదితర అంశాలలో పరీక్షించి అందులో ఎంపికైన వారికి ఎత్తు, బరువు తదితర శారీరక కొలతల పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అందులో ఎంపికైన వారికి పేరాగ్రాఫ్ రాయించడం జరుగుతుందన్నారు. అనంతరం డ్రగ్ పరీక్షలు, మెడికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అభ్యర్థులు వారికి నిర్దేశించిన సమయంలో రిక్రూట్మెంట్ ప్రదేశానికి చేరుకోవాలని చెప్పారు. పరుగు ప్రక్రియ అర్ధ రాత్రి 12 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. అభ్యర్థుల శరీరంపై ఎక్కడా ఐదు సెంటిమీటర్లు మించి టాటూలు ఉండరాదని, అయితే గిరిజన తెగలకు మాత్రం వారి ఆచారాల మేరకు వెసులుబాటు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తుది పరీక్షలలో ఎంపికైన అభ్యర్థులకు రెండు, మూడు నెలల తర్వాత సులభ మెడికల్ పరీక్షలు నిర్వహించి, నియామకం చేయడం జరుగుతుందని చెప్పారు. ఎంపికైన అభ్యర్థులకు వారు రిజిస్టర్ చేసుకున్న ఇ – మెయిల్ కు నియామక ఉత్తర్వులు పంపించడం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం మౌలిక సదుపాయాలు కల్పనలో సహకరించాలని కోరారు.నాగార్జున విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ డైరెక్టర్ సత్య పాల్ మాట్లాడుతూ అభ్యర్థులు బూట్లు ధరించి పాల్గొనటం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ మేజర్ అమర్ దీప్ కుమార్, అదనపు పోలీసు సూపరింటెండెంట్ హనుమంతు, గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, జిల్లా రవాణా శాఖ అధికారి కె.శ్రీహరి, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం. శ్రీనివాస రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, మంగళగిరి తహసీల్దార్ దినేష్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పచ్చి మేతతో పశువులకు ఆరోగ్యం



**హరిత గోపాలం పథకం ద్వారా పశు పోషకులకు ప్రోత్సాహం**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** క్రోసూరు మండలంలో ఊటుకూరు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరమును టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వేగుంట రాణి, గ్రామ సర్పంచ్ జరిపోతు బుచ్చయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెదకూరపాడు సహాయ సంచాలకులు డాక్టర్ కోమ్మినేని శివ సారధి బాబు, ఎంపీడీవో జి. రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో షేక్ మొహమ్మద్ సుభాని, క్రోసూరు పశు వైద్యాధికారి డాక్టర్ షేక్ .బషీర్, కరపత్రాలను స్థానిక గ్రామ నాయకుల చేత ఆవిష్కరించారు. పెదకూరపాడు సహాయ సంచాలకులు డాక్టర్ కొమ్మినేని శివ సారధి బాబు మాట్లాడుతూ పశు గ్రాసాల ప్రాముఖ్యత గురించి రైతులకు వివరిస్తూ పాడికి ఆధారం పచ్చిమేత అని పచ్చి మేత లేనిదే పాడి ఎప్పుడు లాభా సాటి కాదని కేవలం వరిగడ్డి ఎండు చొప్పలమీద ఆధారపడి తే ప్రయోజనం లేదని తెలిపారు. పచ్చి మేత మేపిన పశువులు ఆరోగ్యంగా ఉండి సకాలంలో ఎదకు వచ్చి చులు కడతాయని తెలిపారు. ఫాలో తద్వారా పాల ఉత్పత్తి పెరిగి ఉత్పత్తి ఖర్చు తగ్గి, పాడి లాభసాటిగా ఉంటుందని తెలిపారు. అందుకోసమే ప్రభుత్వము "హరిత గోపాలం" పథకం ద్వారా పశు పోషకులు పశుగ్రాసాలను ప్రోత్సహించే విధంగా ఉపాధి హామీ పథకము ద్వారా 100 శాతం రాయితీని ప్రభుత్వం కేటాయిస్తుందని తద్వారా రైతులు సుమారుగా 56 వేల వరకు ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. రైతులు తమ దగ్గర ఉన్న పొలంలో 25 సెంట్లు నుండి ఎకరం పొలం వరకు బహువార్షిక పశుగ్రాసాలు (సూపర్ నీ పియర్ గడ్డి) రెండు సంవత్సరాలపాటు సాగు చేసుకోవాలి. ఈ పథకానికి రైతులు కరువు పని కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు మరియు సొంత పొలము 1బి అడంగల్ జిరాక్స్ కాపీలను దగ్గర ఉన్న క్రోసూరు పశువైద్యశాలలో దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు. వేగుంట రాణి మాట్లాడుతూ డాక్టర్ ఇచ్చిన సలహాలు, సూచనలను రైతులందరూ పాటించి పాడి మీద స్థిరమైన ఆదాయం వచ్చే విధంగా చూసుకోవాలని తెలిపారు. గ్రామంలోని పాడి రైతులందరూ ఈ పశు ఆరోగ్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎంపీడీవో రవికుమార్ మాట్లాడుతూ పశువులకు గృహ వసతి అవసరమని అందుకు అనుగుణంగా రైతులు మినీ గోకులం పథకం ద్వారా పశుశాలలు నిర్మించుకొని లేబర్ ఖర్చు, పాల ఉత్పత్తి ఖర్చు తగ్గించుకొని లాభాలు పెంచుకోవాలని తెలిపారు. ఈ శిబిరం పునరుత్పత్తి, అనారోగ్య సమస్యలతో ఉన్న 152 పశువులకు చికిత్స చేయడం జరిగినది. 1600 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగినది. 400 జీవాలకు బొబ్బ వ్యాధి టీకాలు వేయడం జరిగినదని, ఈ శిబిరం ద్వారా 62 మంది రైతులు లబ్ధి పొందారని క్రోసూరు పశువైద్యాధికారి డాక్టర్ షేక్. బషీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది రామావతు ఆంజనేయులు నాయక్ ,షేక్ పర్వీన్ ,కీర్తి, ఇంద్రాణి ,చట్ట గోపి, ల్యాబ్ టెక్నీషియన్ నందివర్ధన్, గోపాలమిత్ర షేక్ అబ్దుల్లా, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.



## పశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ కవిత

**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం ముగుచింతలపాలెం గ్రామంలో పసుసంరక్షణ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ కవిత మాట్లాడుతూ గ్రామంలోని ఉన్నటువంటి పశు వులను వాటికి సంబంధించిన సీజనల్ వ్యాధుల పైన ప్రజలకు అవగాహన కల్పించి అదేవిధంగా వాటికి సంబంధించి మందులు ఇవ్వటం టీకాలు వేయటం జరుగుతుందని కవిత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, గ్రామ కమిటీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ లెనిన్ వర్ధంతి వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** కామ్రేడ్ లెనిన్ వర్ధంతి సందర్భంగా లెనిన్ చిత్రపటానికి సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు .ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఎలక్ట్రోల్ మ్యాపింగ్ బీఎల్ఓలు కీలక భూమిక పోషించారు

**జీఎంసీ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు**

గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా ఎలక్ట్రోల్ మ్యాపింగ్ విషయంలో రాష్ట్రంలోని ఇతర అర్బన్ నియోజకవర్గాలతో పోలిస్తే 95 గుంటూరు తూర్పు, 94 పశ్చిమ నియోజకవర్గాల్లో 50 శాతంకి పైగా మ్యాపింగ్ చేసినందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రత్యేకంగా అధికారులు, బీఎల్ఓలకు అభినందనలు తెలిపారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం బీఎల్ఓ, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. బుధవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని అదనపు కమిషనర్ చాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ లెవల్ ఏజంట్లను నియమించుకొని వివరాలను తమకు అందించాలని కోరారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జరిగే సర్వేని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పరిశీలించి, సర్వే వేగవంతానికి సహకరించాలన్నారు. త్వరలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బీఎల్ఓల సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్ఓలు బి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సూరజ్ కుమార్, ఎస్.రామకృష్ణ (బిజెపి), ఎస్.శ్రీనివాసరావు (వైఎస్సార్‌సీపీ), బి.సునీల్ కుమార్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), టి.సేవా కుమార్ (అమ్ ఆద్మీ పార్టి), సిహెచ్.వాసు (బిఎస్పీ), ఎస్.కార్తీక్ (సిపిఎం), త్రినాద్ (జనసేన) డిప్యూటీ తహసీల్దార్ నాగ మల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి పెమ్మసాని కలిసిన జిఎంసి కమిషనర్ మయూర్ అశోక్

**నగరంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ**



గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: నగర కార్పొరేషన్ కమిషనర్?గా నూతనంగా పదవీ బాధ్యతలను స్వీకరించిన కే. మయూర్ అశోక్ బుధవారం నాడు గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ సౌకర్యాల మెరుగుదల వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో కీలకమని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. గుంటూరు నగర అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పెమ్మసాని భరోసా ఇచ్చారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని తెలిపారు. ఈ మర్యాదపూర్వక సమావేశం గుంటూరు నగర అభివృద్ధికి మరింత ఊతమివ్వనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాక్సినేషన్

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో దుగ్గిరాల బాలి కోన్నత పాఠశాల విద్యార్థు ను లు 84 మంది మొదటి డోస్ వ్యాక్సినేషన్ వేయించుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి తెలిపారు .వాక్సిన్ ఫర్ ప్రివెన్సీస్ ఫర్ సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ నిమిత్తం తెనాలిలోని ఎం పి ఎల్ బాయ్స్ హైస్కూల్లో రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం సౌజన్యంతో వాక్సిన్ వేయించుకున్నట్లు హెచచవతీతీచం ఎస్ శోభా దేవి తెలిపారు.



## గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు, కంఠంరాజు కొండూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని తెనాలి సబ్ డివిజన్ ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్ విజయబాబు నిర్వహించారు. రైతులకు జొన్న, పెసర పంటలలో మేలైన పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. పెసర పంటలో సహజ నత్రజని స్థిరీకరణ వ్యవస్థ ఉండడం వలన మొక్క స్వయంగా నత్రజని సమకూర్చుకుంటుందని రైతులు ఎకరాకు రెండు బస్తాల యూరియా పెసర పంటకు వేస్తున్నారని, దానివల్ల చీడపీడలకు గురికావడం, దిగుబడి తగ్గిపోవడం జరుగుతుందని విజయ బాబు అన్నారు. జొన్న పంటలో కత్తెర పురుగు ఆశిస్తే సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో తెనాలి సబ్ డివిజన్ ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయబాబు, విస్తరణాధికారి ప్రజ్ఞానబాబు, ఉద్యాన సహాయ సహాయకులు జి ప్రశాంత్, విఏఏలు భాను ప్రకాష్, బాలచంద్రశేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు

## బాల్యవివాహాల పై అవగాహన ర్యాలీ

తెనాలి, మేజర్ న్యూస్ : బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక 28 వ వార్డు లో బుధవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, స్తానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ, సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి బాల్య వివాహల వలన జరిగే నష్టాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి హర్షిని, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏ నాగమణి అంగన్వాడి కార్యకర్తలు నాగలక్ష్మి, లావణ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పిఎం సూర్య ఘర్ లక్ష్యాలు సాధించాలి

## కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి సూర్య ఘర్ లక్ష్యాలను నిర్దేశిత సమయంలో జిల్లాలో సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం అమలుపై జిల్లాలో ల్యాండ్ సర్వే పూర్తయిన చోట సోలార్ పరికరాలు ఏర్పాటు చేసే పనిని మొదలు పెట్టాలని, నాణ్యత పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయములో జిల్లా రెవెన్యూ అధికారి షేక్ ఖాజావలితో కలసి ఏపిఎస్ పీడిసిఎల్ సూపరింటెండెంట్లు , బ్యాంకర్స్ తో సూర్య ఘర్ ప్రాజెక్టు ప్రగతి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సూర్య ఘర్ పథకం ముఖ్యమైన కార్యక్రమం అని, ప్రతి వారము ప్రగతి రావాలని స్పష్టం చేశారు. బ్యాంకర్లు లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలనీ పెర్ఫొంటూ బ్యాంక్ ల వారీగా ఉన్న పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకర్స్ కు ఏమైనా సమస్యలు వుంటే ఎల్ డి ఎం దృష్టికి తీసుకువెళ్లాలని కలెక్టర్ అన్నారు. ఈ పథకంలో ఎస్.సి, ఎస్.టిలను ప్రోత్సాహించుటకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మార్చి 31 లోపల పెండింగ్ పనులు పూర్తీ చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. కొన్ని గ్రామాల్లో ప్రయోగాత్మక ప్రాజెక్ట్ లుగా తీసుకుని శత శాతం సూర్య ఘర్ పథకం అమలు చేయాలని సూచించారు. ఏపిఎస్ పీడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (అపరేషన్స్) సిహెచ్.రమేష్ మాట్లాడుతూ జిల్లాలో సూర్యఘర్ పథకం 18,285 మంది రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. వారిలో 6,165 మంది గృహలకు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మిగిలిన వారికి బ్యాంకర్స్ లోన్ మంజూరు చేయవలసి ఉందన్నారు. ఎల్ డి ఎం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకులు వారి మార్గదర్శకాలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేస్తున్నారని చెప్పారు. కొంత మంది బ్యాంక్ మేనేజర్లు కొటేషన్ లు ఇచ్చిన మొత్తం మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో ఏపిఎస్ పీడిసిఎల్ సూపరింటెండెంట్ (సిఆర్ డి) ఎం శ్రీనివాస రావు , ఏపిఎస్ పీడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు , వెండర్స్ , తదితరులు పాల్గొన్నారు.

### కెఎల్ యులో ఘనంగా ముగిసిన అఖిల భారత అంతర్-విశ్వవిద్యాలయాల

# పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్





**మంగళగిరి, మేజర్ న్యూస్:** వడ్డేశ్వరంలోని కె.ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ లో అఖిల భారత అంతర్-విశ్వవిద్యాలయాల పురుషుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ క్రీడలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. ముగింపు సభకు అమరావతి బోటింగ్ క్లబ్ అధ్యక్షుడు తరుణ్ కాకాని ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ టోర్నమెంట్? కు దేశవ్యాప్తంగా ఉన్న నాలుగు జోన్లలో విజేతలయిన 16 యూనివర్సిటీల నుండి 16 జట్టులు పాల్గొన్నాయి. ఒక్కో జోన్ కు నాలుగు జట్టులు చొప్పున మొత్తం 16 జట్టులు 16 విశ్వవిద్యాలయాల నుండి బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు. మొదట లీగ్ మ్యాచ్ లు, తరువాత ప్రీ ఫైనల్ మ్యాచ్ లు, ఆ తరువాత సెమీ ఫైనల్ మ్యాచ్ లను నిర్వహించారు. లీగ్ మ్యాచ్ లో ప్రతీ జట్టు మూడు మ్యాచ్ లను ఆడాయి. రెండు మ్యాచ్ లలో వరుస విజయాలను సొంతం చేసుకున్న జట్టు సెమీ ఫైనల్ కు ఎంపికయింది. చివరిగా ఫైనల్ మ్యాచ్ లో ప్రథమ విజేతగా కర్నాటకకు చెందిన జైన్ యూనివర్సిటీ మొదటి స్థానంలో నిలిచింది. ద్వితీయ విజేతగా పంజాబ్ కు చెందిన చండీఘర్ యూనివర్సిటీ రెండవ స్థానంలో నిలువగా కేరళకు చెందిన యూనివర్సిటీ ఆఫ్ కాలికట్, చెన్నై కు చెందిన ఎస్.ఆర్.ఎం. ఐఎస్.టి యూనివర్సిటీలు రెండూ మూడవ స్థానంలో స్థానంలో నిలిచాయి. దీంతో తృతీయ బహుమతిని రెండు యూనివర్సిటీలకు కలిపి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరయిన తరుణ్ కాకాని మాట్లాడుతూ భారత్ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో భారత్ సత్తాను చాటుతున్నారని అన్నారు. ఖేలో ఇండియా వంటి పలు అంశాలను జోడించి కేంద్ర ప్రభుత్వం దేశంలో క్రీడలకు పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు. కెఎల్ యూనివర్సిటీ కూడా క్రీడలను ఎక్కువగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తాను కెఎల్ యులోనే విద్యాభ్యాసం చేసినట్లు చెప్పారు. తనకు పాఠాలు చెప్పిన అధ్యాపకుల సమక్షంలో తాను ముఖ్య అతిథిగా రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విజేతలకు అభినందనలు తెలిపారు. అనంతరం కెఎల్ యూనివర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి. పార్ధసారదివర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ప్రో విసి డాక్టర్ ఎవిఎస్ ప్రసాదులు ముఖ్య అతిథి తరుణ్ కాకాని ని ఘనంగా సత్కరించారు. కెఎల్ విశ్వవిద్యాలయానికి చెందిన అంతర్జాతీయ స్థాయి ఇండోర్ స్టేడియంలో ఈ మ్యాచ్?లు గత శనివారం నుండి నేటి బుధవారం వరకు జరిగాయి. క్రీడలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు కెఎల్ క్రీడల డైరెక్టర్ , సౌత్ జోన్ బ్యాడ్మింటన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కె.హరికిషోర్ తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు అన్నిరకాల వసతి, భోజనం, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. వైస్-ఛాన్సలర్ జి. పార్ధసారధి వర్మ, క్రీడల డైరెక్టర్ కె. హరికిషోర్, ఇతర అధికారులు ఈ సందర్భంగా పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించడం ఈ టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా యూనివర్సిటీల పరిశీలకులు డాక్టర్ కిరణ్, వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో విసిలు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కె.ఆర్.ఎస్.ప్రసాద్, క్రీడల డైరెక్టర్ డాక్టర్ కె.హరికిషోర్, డీన్ సలహా దారు డాక్టర్ హబీబుల్లా ఖాన్ , వ్యాయమ అధ్యాపకులు పాల్గొన్నారు.

### ఈశ్వర్ కళాశాల డిప్లొమా విద్యార్థులకు

# కుమార్ పంప్స్ ప్రైవేట్ లిమిటెడ్ పారిశ్రామిక సందర్శన




**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** నరసరావుపేట స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమా మొదటి సంవత్సరం కోర్ విభాగాలు చదువుతున్న విద్యార్థులు పారిశ్రామి క సందర్శనలలో భాగంగా తెనాలిలో గల కుమార్ పంప్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను సందర్శించటం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి నాగమల్లేశ్వర రావు తెలియచేశారు. ఈ పారిశ్రామిక క్షేత్ర సందర్శన లో భాగంగా కుమార్ పంప్స్ ఫిట్టింగ్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి మానుకొండ అన్వేష్ ఉ ఇన్స్టలేషన్ ఇంచార్జ్ రమణయ్య మాట్లాడుతూ నాణ్యమైన పంపు సెట్లు మరియు నీటి మోటార్లను తయారు చేయడంలో తమ కుమార్ పంప్స్ ఉ మోటార్స్ సంస్థ అగ్రగామిగా పేరొందిందని పేర్కొన్నారు. పంపు మరియు మోటారు సెట్లను తయారు చేసే విధానాన్ని విద్యార్థులకు ప్రత్యక్ష పద్ధతిలో చూపించామని తెలిపారు. అంతే కాకుండా పంపుసెట్లలో ఉపయోగించే విడి భాగాల తయారీ మరియు తయారీలో ఉపయోగించే మెటీరియల్ గురుంచి, విడి భాగాలను వాడే పద్ధతులను గురించి సవివరంగా తెలియజేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డా. జి.నాగ మల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా జాయిన్ అయిన మొదటి సంవత్సరం నుండే క్షేత్ర సందర్శనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, తద్వారా విద్యార్థుల్లో పరిణితి మరియు ప్రాక్టికల్ నాలెడ్జ్ మెరుగు పడతాయన్నారు. ఈ పారిశ్రామిక సందర్శనలో కళాశాల సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు టి. వేణుగోపాలా చారి, సి.యస్.సి అధ్యాపకురాలు లంకా వెంకట దీప్తి మరియు డిప్లొమా మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.



# విశ్వబ్రాహ్మణులను బీసీలుగా మార్చిన ఘనత గానాల రామ్మూర్తిదే

### కొనియాడిన చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించినటువంటి గానాల రామ్మూర్తి జయంతి కార్యక్రమాన్ని వినుకొండ శాసనసభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ చేతుల మీద పూలమాల వెయ్యడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల రిజర్వేషన్ పితామహుడు గానాల రామ్మూర్తి అని కొనియాడారు గానాల రామ్మూర్తి 134 జయంతి కార్యక్రమం ఇలా జరగటం చాలా ఆనందదాయకంగా ఉందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎమ్మెల్సీగా పనిచేయటం చాలా గర్వకారణం అని ఓసి లుగా ఉన్న విశ్వబ్రాహ్మణులను బీసీ లుగా మార్చిన ఘనత గానాల రామ్మూర్తి కి దక్కుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం తోటే సాధ్యమని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విశ్వబ్రాహ్మణులకు కార్పొరేషన్ డెవలప్మెంట్ ఇచ్చి ఆర్థికంగా ఎదగడానికి సహాయ సహకారాలు అందించిందని అదేవిధంగా విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఎదగడానికి కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని మోతడక వీరాచారి కోరారు ఈ కార్యక్రమంలో దీకొండ వెంకటాచారి టైగర్ ఆచారి వద్దిపాటి వెంకటాచారి నాగేశ్వరరావు రమణయ్య సిరసనగండ్ల లక్ష్మణాచారి నాగలింగాచారి రామలింగాచారి పత్తిపాటి నాగలింగాచారి బ్రహ్మం ఒడ్డెగుంట శ్రీను పరమేశ చారి ఆంజనేయ చారి తదితరులు పాల్గొన్నారు



# మండలాభివృద్ధికి సహకరించాలి

### ఎంపీపీ పద్మావతి




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** మండలాభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు ఇంటూరి పద్మావతి కోరారు. గుంటూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఎంపీడీవో బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ... మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి సమాన ప్రాతిపదికన నిధులు కేటాయిస్తున్నట్లు సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత కు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు దర్శి సుజాత, ఎంపీటీసీ సభ్యులు జి భూలక్ష్మి, కాకాని రమేష్, కో ఆప్షన్ సభ్యులు షేక్ కరిముల్లా, మండల పరిషత్ ఏవో విద్యాసాగర్ రెడ్డి, ఎంఈఓ కుద్దూస్, ఏవో కిషోర్, సిడిపిఓ విజయలక్ష్మి, ఏపిఎం శాలెంరాజు, సర్పంచు దబ్బిరి సూర్యప్రకాష్ రావు, అరుదల సాంబశివరావు, మబ్బు శిరీష, లలిత కుమారి, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ సిపి వాళ్లు ఎంత రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దు

## గురజాల శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** గురజాల నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ వర్గీయులపై వైసీపీ దాడులు దాదాపు పెద్దవాళ్లు పిల్లలు కలిపి 20 మందికి పైగా చనిపోవడం, 50 మందికి పైగా కాళ్లు చేతులు విరగొట్టడం, మహిళలపై అత్యాచారాలు చెయ్యటం. భూములు ఆక్రమించుకోవడం, 2019-24 మధ్య 5 సంవత్సరాల వైసీపీ పరిపాలనలో అరాచకానికి పరాకాష్టగా చేశారు. ముఖ్యంగా రామాపురంలో అప్పుడు వేముల రాఘవరెడ్డి అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్తని తీవ్రంగా గాయపరిచి, చావు దగ్గరికి వెళ్లి వచ్చే పరిస్థితి చెయ్యటం, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వినోద్ రెడ్డిని, ఆయన భార్యని, చెల్లెల్ని కొట్టి 15 మందిపై 307 కేసు పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరన్నర అయినాకానీ నియోజవర్గంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కూడా మనకి పరస్పర దాడులు వద్దని కూడా మనం నియంత్రించామని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మీడియాకు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి చేసిన రప్ప రప్ప అంటే తప్పేంటి? నరికితే తప్పేంటి? చంపితే తప్పేంటి? అనేది గ్రామస్థాయి కార్యకర్తలు అలవాటు చేసుకుని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ప్రశాంతంగా ఉన్నా.. రెచ్చగొట్టే పద్ధతులు చేయడం జరిగింది. ఉదయం జరిగిన సంఘటన కూడా రెచ్చగొట్టే, మేము అధికారంలోకి వస్తే మిమ్మల్ని నరుకుతాం అనే విధంగా రెచ్చగొట్టడం వల్ల జరిగిన సంఘటన అది. ఏది ఏమైనా నేను గురజాల నియోజవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఒకటే చెబుతున్నాను, 2019-24 మధ్య జరిగిన సంఘటనలు కొన్ని కేసులు రిజిస్టర్ కాలేదు. ఆ బాధ మీకు ఉండొచ్చు. ఖచ్చితంగా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవన్నీ రీ ఇన్వెస్టిగేషన్ చేయించి, మీకు న్యాయం జరిగే విధంగా నేను, ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అన్నీ ముఖ్యమంత్రి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాం అన్నారు. వైసీపీ వాళ్లు రెచ్చగొట్టినా ఎవరూ దయచేసి ఎటువంటి చర్యలకు పాల్పడవద్దు. మీరు రెచ్చిపోవద్దు. శాంతియుతంగా మనం గురజాల నియోజకవర్గంనూ అభివృద్ధి చేసుకుందామ నుకుంటున్నాము. వాళ్లు చేసిన తప్పులే మనతో చేయించాలని చెప్పి ఈ కాసు మహేష్ రెడ్డి లాంటి వ్యక్తులు ప్రయత్నం చేస్తారు. మనం ఎక్కడా తొందరపడకుండా, తొందరపాటు చర్యలు తీసుకోకుండా, వాళ్లు రెచ్చగొట్టినా రెచ్చిపోకుండా సమనయనం పాటించండన్నారు. చట్టపకారం చర్యలు ఉంటాయి. వైసీపీ వాళ్లు ఎంత రెచ్చగొట్టినా పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లండి గానీ, మీరు ఎక్కడా తొందరపడవద్దన్నారు.

# ఎన్ఈసి కళాశాలలో జూబిలేషన్ 2కె26 పోస్టర్ ఆవిష్కరణ

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** నరసరావుపేట స్థానిక ఎన్ఈసి లో జాతీయ స్థాయి టెక్నో మేనాజిక్స్ సాంస్కృతిక మరియు అంతర్ కళాశాల క్రీడా ఉత్సవం సంబంధించిన పోస్టర్ను కళాశాల ప్రిన్సిపాల్ డా.సోము వెంకటే శ్వర్లు బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవ త్సరం నిర్వహిస్తున్న విధంగానే ఈ సంవత్సరం కూడా జూబిలేషన్ 2కె26 ఉత్సవాన్ని జనవరి 23 మరియు 24 తేదీలలో కళాశాల ప్రాంగణం లో నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ ఉత్స వంలో భాగంగా ఇంజినీ రింగ్ మరియు మేనేజ్ మెంట్ విద్యార్థుల కోసం ప్రతి విభాగంలో విభిన్న పోటీలు నిర్వహించడంతో పాటు, క్రీడా మరి యు సాంస్కృతిక కార్యక్రమాలను కూడా భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఈసి చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ జూబిలేషన్ వంటి జాతీయ స్థాయి ఉత్సవాలు విద్యార్థుల్లో నైపు ణ్యాలు, నాయకత్వ లక్షణాలు మరియు సృజ నాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. వైస్-చైర్మన్




మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇది ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని అన్నారు. సెక్రటరీ & ప్రతినిధి శ్రీ మిట్టపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ జూబిలేషన్ 2కె26ను ఘన విజయంగా నిర్వహించేం దుకు కళాశాల యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తోం దని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బ్రాహ్మణ సేవా సమితి వారి ఉచిత సామూహిక ఉపనయనములు



**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** బ్రాహ్మణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25వ తారీకు నాడు ఉచిత సామూహిక ఉపనయనములు నిర్వహించదలచినట్టు కన్వీనర్ బొప్పూడి శివరామకృష్ణ ప్రసాద్ తెలియజేశారు. బ్రాహ్మణ సేవా సమితి వారు ఎన్నో సంవత్సరములుగా ఉచిత సామూహిక ఉపనయనములు నిర్వహించుచున్నట్టు తెలియజేశారు ఈ అవకాశం బ్రాహ్మణులకు మాత్రమే అని చెప్పారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా సమితిలో ఉపనయనముల కరపత్రముల ఆవిష్కరణ జరిగింది. ఉపనయనములు చేసుకోదలుచు కున్న వారు ఫిబ్రవరి 15వ తారీకు లోపల బ్రాహ్మణ సేవ సమితి ఆఫీసులో అప్లికేషన్ అందజేయవలెను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నందిరాజు పాండురంగారావు, ఉపాధ్యక్షులు వేదాంతం వెంకట వినోద్ కిరణ్, కార్యదర్శి రంగా వజ్జుల లక్ష్మీపతి, కోశాధికారి తుళ్లూరు ప్రకాష్, కో కన్వీనర్ ముక్కామల మారుతి రాంగోపాల్, సభ్యులు గొల్లపూడి రామకృష్ణారావు, కర్లపాలెం బాలకృష్ణ, , కటక రాజు సాయిబాబా శర్మ, ఇంజనంపాటి సుబ్రహ్మణ్యం, దుర్భ ఫణిభూషణ్ మరియు తూటు పల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జనవరి 26 చలో పొన్నూరు రాజ్యాంగ హక్కుల పరిరక్షణసభను జయప్రదం చేయండి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట మాల మహానాడు కార్యాలయం లో ఈనెల 26 జరుగు రాజ్యంగా అమలు కార్యక్రమాన్ని పురస్కరించుకొని పొన్నూరులో నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ పరిరక్షణ సభ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ చేతుల మీదుగా బుధవారం కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలై 76 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ దేశంలో భారత రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే దిశగా పాలకులు వ్యవహరిస్తున్నారని కనీసం ప్రతి పేదవాడు సామాజికంగా ఆర్థికంగా ఎదుగుదలకు కృషి చేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ప్రధానంగా కులం పేరిట మతం పేరిట దాడులు రాజ్యాంగ వ్యతిరేకంగా జరుగుతున్నాయని వీటన్నిటిపై మేధావులతో కూడిన భారత రాజ్యాంగ పరిరక్షణ సభా కార్యక్రమాన్ని మాల మహానాడు జాతీయ అధ్యక్షు లు దళిత రత్న గోళ్ళ అరుణ్ కుమార్ మరియు మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మండల వెంకటరావు ఆధ్వర్యంలో జరుగుతున్న బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షులు పుస్తెల జయరావు, నాదెండ్ల మండల ప్రధాన కార్యదర్శి కొరివి మురళీకృష్ణ, ఎడ్లపాడు మండల ఉపాధ్యక్షుడు కూరాకుల అనిల్, జాకబ్ కత్తి శంకర్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నక్యాంటీన్లలో అవసరం లేని వస్తువులను తొలగించాలి

## నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కాలెక్టరేట్, మేజర్ న్యూస్:** అన్నక్యాంటీన్లలో వినియోగించని లేదా అవసరం లేని వస్తువులను తొలగించి, పరిశుభ్రం ఉంచాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. బుధవారం ఆర్టీఓ ఆఫీస్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్నవారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోని అన్న క్యాంటీన్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఉపయోగించని వస్తువులను తొలగించాలన్నారు. ఆహారం వడ్డించే ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలన్నారు. మౌలిక వసతులకు సంబంధించి సమస్యలు రాకుండా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను, జిఎంసి నుండి కేటాయించబడిన నోడల్ అధికారులు రోజు పర్యవేక్షణ చేయాలన్నారు.

# మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణానికి చెందిన వడ్రాణం వెంకటసుబ్బమ్మ, వడ్రాణం నాగేశ్వరరావు, కొసనా రేణుకమ్మ, అడుసుమిల్లి విమలమ్మ వారి జ్ఞాపకార్థం సందర్భంగా బుధవారం విద్యానగర్ వృద్ధాశ్రమంలో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాత పతేళ్ల ఉమామహేశ్వరి, వారి కుటుంబ సభ్యులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా మీ ఇళ్ళల్లో జరిగే ఫంక్షన్లకు కానీ వర్ధంతిలకు కానీ మనకి ఉన్న దాంట్లో కొంతైనా పేదవారికి పంచడం ఎంతో పుణ్య కార్యం. ఈ కార్యక్రమంలో సంస్థ ట్రెజరరీ చిలకపాటి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు అన్నదానం రక్తదానం చేయాలి అనుకున్న వాళ్లు సంప్రదించండి -8333089722.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్ధులకి సర్వేకల్ వ్యాక్సినేషన్



**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం రోటరీ క్లబ్ ఆఫ్ ఆంధ్ర పారిస్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సర్వేకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రోటరీ డిస్ట్రిక్ట్ 3150, రోటరీ డిస్టిక్ 3011 వారి సారథ్యంతో సర్వేకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ సుమారుగా 600 పైన విద్యార్థులకు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమా, ఢిల్లీ క్లబ్ రొటేరియన్ వందనబల్ల, ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి, గుంటూరు క్లబ్ రొటేరియన్ అనిల్, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, పాల్గొన్నారు. మంత్రి మనోహర్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. సర్వేకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమాన్ని అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు , కన్నెగంటి మురళీకృష్ణ ,జి వి నారాయణ,గుత్తా వెంకటరత్నం, పర్యవేక్షించారు. ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ జాస్తి నరేంద్ర, మరియు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో భారీ అగ్నిప్రమాదం

– ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు
– బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది ఎమ్మెల్యే హామీ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో చోటుచేసుకున్న భారీ అగ్నిప్రమాదం. ప్రమాద సమాచారం అందుకు న్న వెంటనే నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. అగ్నిప్రమాదంలో నష్టపోయిన దుకాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, బాధితు లను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ప్రమాదంలో నష్టపోయిన దుకాణ యజమానులకు ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులతో వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ అధికారులు తక్షణమే నష్ట అంచనా నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. అలాగే, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరా వృతం కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖలకు సూచిం చారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే కోరారు.

## కళలు జీవితాన్ని కాంతివంతం చేస్తాయి

– ఎస్వి రామారావు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** కళలు జీవితాన్ని కాంతిమంతం చేస్తాయని, కళలతో కూడిన విద్య నిజమైన విద్య అని ప్రముఖ చిత్రకారుడు , కామన్వెల్త్ ఫెలోషిప్ హోల్డర్, పద్మశ్రీ సిరందాసు వెంకటరామారావు అన్నారు. చిత్రలేఖనంపై వివా విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన సదస్సుకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చిత్రకళ భావాలను వ్యక్తపరిచే ఓ గొప్ప కళ అని, మానవ చరిత్ర సాంస్కృతిని చిత్రకళ ప్రతిభం ఇస్తుందని విద్యార్థులకు తెలిపారు. సృజనాత్మకత పెంపొందించేందుకు ఈ కళ దోహద పడుతుందని తెలిపారు. కళాభిరుచి ఉన్నవారు మృదుహృదయులుగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివా డైరెక్టర్ ఎల్ టి కమాండర్ కే శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సిహెచ్ సరళ, డ్రాయింగ్ టీచర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వివిధ రైల్వేస్టేషన్లో లోపాలు అధికారులకు తెలియజేసిన దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కొంకా రాధ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కొంకా రాధ దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ ని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ సుధేష్ణ సేన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు , పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆదేశాల మేరకు, నంద్యాలనల్లపాడు మధ్య రైల్వే మార్గ పరిశీలన నిమిత్తం వచ్చిన సందర్భంగా, వినుకొండ రైల్వే స్టేషన్ నందు బోర్డు సభ్యురాలు రాధ వారిని కలిసి నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని వివిధ రైల్వే స్టేషన్లలో ప్రయాణికులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల లోపాలను, భద్రతా సమస్యలు, రైళ్ల నిలుపుదల, ప్లాట్‌ఫామ్ సదుపాయాలు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర అంశాలను ఆమె సవివరంగా అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సంబంధిత సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ, వివరాలతో కూడిన వినతిపత్రాలను రైల్వే అధికారులకు అందజేశారు. ప్రజలకు మెరుగైన రైల్వే సేవలు అందించడమే లక్ష్యంగా జిఎం ని కలవడం జరిగిందని కొంకా రాధ ఒక ప్రకటన లో తెలిపారు.

## స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు 2026 క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన 2026 క్యాలెండర్ను సోమవారం కలెక్టర్ తన ఛాంబర్లో పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రజలకోసం ప్రభుత్వం అందిస్తున్న 500 రకాల సేవల గూర్చి అందులో పేర్కొన్నారు. ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ఫొటోతో కూడిన ఈ క్యాలెండర్ను జిల్లాలోని 538 స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డులకు బుధవారం నుంచి అందిస్తామని జిల్లా స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు జిల్లా అధికారి ఎం.వెంకట రెడ్డి పాల్గొన్నారు.

# గురజాలలో తెలుగుదేశం గుండాలు రాజ్యమేలుతున్నారు

– గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి




**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్:** గురజాలలో గూండాలు రాజ్యం వెళ్తున్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే యరపతినేని శ్రీనివాసరావు ఎమ్మెల్యే అయితే ఇక్కడ ఉండేది గూశీడాల రాజ్యం అని చెప్పాశీ, ఈరోజు అదే చూస్తున్నాం, రోజుకో ఘటన ఒక ఊరిలో కొట్టారని, మరొక చోట చంపారని, ఒక ఊరిలో ఎస్సీలను ఊరి నుండి వెలివేసారని, మరోచోట మైనార్టీలపై దాడి చేశారని, ఇక నిత్యం ఇదే అభివృద్ధి, సంక్షేమం ఏమీ ఉండవు, కేవలం దాడులు చేయటానికి ఈ రోజున బయభ్రాంతులు చేసి దోచుకోవటానికే తెలుగుదేశం పార్టీ వాళ్లకు అధికారం, ఒక ఎంపీటీసీ పై నడి రోడ్డు మీద దాడి చేస్తే, దాచేపల్లి సిఐ అంటాడు బండి మీద నుంచి పడ్డాడు అంటాడు నువ్వు చూసావా, క్లియర్ గా అక్కడ రాడ్లతో కొట్టింది కనిపిస్తుంటే, ఎస్పీ ని కలిసి చెప్పి వచ్చాను, డి ఎస్ పి కీ చెప్పి వచ్చాను, తక్షణమే కేసు బుక్ చేయాలి, ఎవరైతే నిందితులు ఉన్నారో వాళ్ళని అరెస్టు చేయాలి, లేకపోతే పోలీసులు మీద హైకోర్టులో కేసు వేస్తాం, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి పెట్టేదే లేదు, జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాం, ఈరోజు సాయంత్రం కల్లా కంప్లైంట్ తీసుకోకపోతే, రేపు అందరం దాచేపల్లి పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి, ఒక మనిషి పై పట్టపగలే దాడి చేస్తే, ప్రజాస్వామ్యం ఉందా లేదా..! పోలీసులు వచ్చి ఆ దెబ్బ తగిలిన అతన్ని చూడలేదు, బండి పై నుంచి పడ్డాడని అంటానికి ఎలా... బహిరంగంగా మనిషి పై దాడి జరిగితే, శాంతి పద్ధతులు కాపాడవలసిన పోలీసులు అయితే, ఎలా ఉంటుందో చూస్తున్నాం, ఈ దాడి జరిగిన సంఘటనపై కేసు కట్టకపోతే , ఆ స్టేషన్ ఆఫీసర్ నీ ఎఫ్ఐఆర్ లో చేరుస్తాం, అతనికి కూడా ఈ దాడిలో బాధ్యత ఉందని, అనుమానం కాదు నిజం, వ్యక్తం అవుతుంది. నిజంగా దాడి జరిగినప్పుడు పోలీసులు కర్తవ్యం కేసు కట్టి ఏమి జరిగింది. ఎలా జరిగింది, దాడి జరిగిన వాళ్ళ మీదే కేసు కట్టబోతున్నారట, ఈ తెలుగుదేశం రాజ్యం ఎలా ఉందో తెలియజేయటానికి, ధర్మం న్యాయం వచ్చే రోజు వస్తుంది, ఎవరైతే తప్పు చేశారో ఇంతకీ పదిరెట్లు అనుభవించే రోజు కూడా తప్పకుండా వస్తుంది. ఈ అధికారం ఎవరికి శాశ్వతం కాదు, గతంలో కూడా చూశాం, రేపు అనుభవిస్తారు. చూసి చూడనట్లు పోయారు జగన్మోహన్ రెడ్డి, ఎవరైతే అవినీతి అధికారులు ఉన్నారో వాళ్లనే బొక్కలో వేస్తామనీ పిన్నెల్లి, తేలుకుట్ల వాళ్లకు చెప్పారు. కనీసం దర్మం ఉండాలి, ఒకళ్ళను చంపటానికి ప్రయత్నం చేస్తే, కంప్లైంట్ కూడా తీసుకోకపోతే , ఊరికే కూర్చునే రోజులు కావు, హైకోర్టులో కేసు వేస్తాం, పోలీస్ స్టేషన్ కి, డీఎస్పీ ఆఫీసుకు, ఎస్పీ ఆఫీసుకు అందరం వెళ్లి, కంప్లైంటు రిజిస్టర్ అయ్యేవరకు, ఫిర్యాదుకు న్యాయం జరిగే వరకూ మా అందరి పోరాటం ఉంటుందని అన్నారు.

# నృసింహుని మాలాధారణ మండల దీక్షలు స్వీకరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఎగువ సన్నిధిలోని శ్రీ పానకాల స్వామి వారి ముఖ మండపంపై బుధవారం భక్తులు నృసింహుని మాలాధారణ మండల దీక్షల స్వీకరణ మహోత్సవం ఘనంగా జరిగింది. దేవస్థానం ప్రధాన అర్చకులు, గురుస్వామి మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు భక్తులకు మాల వేసి దీక్ష ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల సేవా ట్రస్ట్ చైర్మన్ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాలాధారణ దీక్ష స్వీకరించే భక్తులకు దీక్ష వస్త్రాలను ఉచితంగా అందజేశారు. సుమారు 150 మంది భక్తులకు వస్త్రాలు పంపిణీ చేశారు. ట్రస్ట్ ప్రతినిధులు వీరేంద్ర, రాఘవేంద్ర చేతుల మీదుగా దీక్ష స్వీకరించే భక్తులకు వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం దేవస్థానం ప్రధాన అర్చకులు, గురుస్వామి శ్రీనివాస దీక్షితులు మాట్లాడారు. శ్రీ స్వామి వారు మనకు తల్లి, తండ్రి, గురువుగా ఉండి మనల్ని కాపాడుతున్నారన్నారు. అటువంటి శ్రీ స్వామివారి దీక్ష తీసుకునే భక్తులకు తోట శ్రీనివాసరావు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్ల సేవా ట్రస్ట్ ఏర్పాటు చేసి సుమారు 16 సంవత్సరాల నుంచి నరసింహుని మాలాధారణ దీక్ష స్వీకరించే భక్తులకు ఉచితంగా దీక్ష వస్త్రాలు పంపిణీ చేస్తూ, వారికి శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయం ఆవరణలో అన్న ప్రసాదం( సద్ది) ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి గురుస్వామి, శివాలయం ట్రస్ట్ బోర్డు మాజీ ధర్మకర్త అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, భక్త బృందం ప్రతినిధులు చింకా లవన్ కుమార్, రుద్రు వినయ్ కుమార్, చంద్, కె హనుమంత్ నాయక్, నల్లగొర్ల గణేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంయూ సహకారంతో ఎస్ఆర్ఎంలో కృత్రిమ మేధ

– దశల వారీగా ఏఐ టెక్నాలజీ అభివృద్ధికి చర్యలు
– మీడియా సమావేశంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్



**మంగళగిరి,మేజర్ న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)వంటి సాంకేతికతల వినియోగం పెరుగుతోంది. అన్ని రంగాల్లోనూ ఏఐ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏఐ ఇనిస్టిట్యూట్ ను ఏర్పాటు చేసి టెక్నాలజీ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని ఏపీ ఎస్ఆర్.ఎం. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఏఐకి కేంద్రబిందువుగా మారిన కార్నెగీ మెలన్ యూనివర్సిటీ (యూఎస్)లో‘ ఎస్ఆర్ఎం వర్సిటీకి చెందిన నలుగురు ప్రొఫెసర్లు ఆరు నెలల పాటు శిక్షణా తరగతులకు హాజరయ్యారు. వీరితో కలిసి వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్ బుధవారం మీడియాతో మాట్లాడారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో ఏఐ వినియోగం ఇప్పటికే విస్తృతమైంది. ఈ సాంకేతిక వినియోగం సాఫ్ట్వేర్ కంపెనీ లకే పరిమితం కాదు. ఇంజనీరింగ్, బ్యాంకింగ్, ప్రభుత్వ సేవలు.... ఇలా అన్ని రంగాలూ దీన్ని వినియోగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఏఐ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా బోధనా నిపుణులను నియమించుకునే ప్రక్రియ మొదలు పెట్టడమే కాకుండా ఏఐ సేవలను విస్తృత పరిచే మౌలిక సదుపాయాలను వర్సిటీలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి సీఎంయూకు వెళ్లి వచ్చిన ప్రొఫెసర్ నవీన్ కుమార్, డాక్టర్ సలేటి సుమలత, డాక్టర్ ఆషు అబ్దుల్, డాక్టర్ సునీల్ చిన్నదొరైలు కార్నెగీ మెలన్ యూనివర్సిటీలో తాము గుర్తించిన టెక్నాలజీ అభివృద్ధి అంశాలను వివరించారు. అక్కడి యూనివర్సిటీలో అమల్లో ఉన్న బోధనా పద్ధతులు, పాఠ్యప్రణాళిక, లేబోరేటరీలు, పరిశోధనల తీరును, వాటికి లభిస్తోన్న ప్రోత్సహకాలను వివరించారు. ఏఐ తో కొనసాగే రోబోటిక్స్, కోడింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ తరగతుల గురించి వివరించారు. అంతర్జాతీయంగా పరిశీలిస్తే ఏఐలో టాప్ 2 లో ఉన్న యూనివర్సిటీ కార్నెగీ మెలన్ యూనివర్సిటీ. ఈ యూనివర్సిటీ క్యూఎస్ ర్యాంకింగ్ లోనూ రెండోస్థానంలో ఉందని, అక్కడి బోధనా పద్ధతులు, పరిశోధనల ప్రక్రియను ఏపీ ఎస్ఆర్ఎంలో అమలు సర్చాల్సి ఉందని వీరు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రీసెర్చ్ డీన్ డాక్టర్ రంజిత్ థాపా, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ సీవీ టామి, డాక్టర్ జితిన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పట్ల అంకిత భావానికి దక్కిన సముచిత గౌరవం

## - ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పార్టీ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడి అంకిత భావంతో క్రమశిక్షణతో కూడిన సేవలందించిన ప్రతి కార్యకర్తకు కూడా తెలుగుదేశం పార్టీ సముచిత స్థానం కల్పించి సముచిత గౌరవంతో సత్కరిస్తుందని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని మండల పరిధిలోని నంబూరు గ్రామానికి చెందిన పడమట జగదీష్ కుమార్ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శిగా నియమితులయ్యారు ఈ సందర్భంగా పడమట జగదీష్ కుమార్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి బుధవారం నంబూరు గ్రామం నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ బహిరంగ ర్యాలీగా బయలుదేరి పెదకాకాని సెంటర్ కు చేరుకున్నారు పెదకాకాని సెంటర్లోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం పడమట జగదీష్ కుమార్ ను పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు దుశ్శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ నాయకులు పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దర్శి భాస్కరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడిన కార్యకర్తకు ప్రతిఫలం తప్పక ఉంటుంది అనేదానికి పడమట జగదీష్ కుమార్ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి గా నియామకమే నిదర్శనమని



పేర్కొన్నారు పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకొని వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించడంలో పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ముందు వరసలో ఉంటారని పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోసూరి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలను సమన్యాయంతో ముందుకు తీసుకు వెళ్ళటం ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సామాజిక న్యాయానికి నిదర్శనమని అన్నారు పెదకాకాని వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు నంబూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాకిరెడ్డి జయరామిరెడ్డి మాట్లాడుతూ గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేసిన పడమట జగదీష్ కుమార్ కు గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పదవి ఇచ్చి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తన విజ్ఞతను చాటుకున్నారని అన్నారు పడమట జగదీష్ కుమార్ మాట్లాడుతూ పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని గుంటూరు పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో నంబూరు గ్రామానికి చెందిన డిసిసి చైర్మన్ జొన్నల మురళీకృష్ణారెడ్డి పెదకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉయ్యూరు వెంకట్ రెడ్డి రవి మాస్టర్ ఉప్పల లక్ష్మయ్య షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల ను పరిలించిన జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ 22 వ తేదీన గురువారం కోటప్పకొండ పర్యటనలో పాల్గొననున్న నేపథ్యంలో, అక్కడ ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఉప ముఖ్య మంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని భద్రతకు ఎలాంటి అంతరాయం కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. పర్యటన షెడ్యూల్ ప్రకారం ఉదయం 10:30 గంటలకు ఉప ముఖ్యమంత్రి కోటప్పకొండకు చేరుకోనున్నారు. ఉదయం 11:00 గంటలకు కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకోనున్నారు. ఉదయం 11:35 గంటలకు కొత్తపాలెం రోడ్డును ప్రారంభించను న్నారు. ప్రజలు గుంపులుగా చేరకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వీవీఐపీ ప్రయాణ మార్గాల్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. వీవీఐపీ భద్రత దృష్ట్యా హెలిప్యాడ్ వద్ద, కొండపై దర్శన ప్రాంతంలో, కొత్తపాలెం రోడ్డు ప్రారంభించే ప్రాంతంలో జిల్లా భద్రతా విభాగం (డి స్



డబ్ల్యూ) సిబ్బందితో క్షుణ్ణమైన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులను మాత్రమే లోపలికి అనుమతించాలని, అనుమానాస్పద వ్యక్తులను ముందుగానే గుర్తించి పై అధికారు లకు సమాచారం అందించాలని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, కార్యక్రమానికి హాజరయ్యే ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భద్రతా చర్యలను అమలు చేయాలని ఎస్పీ సూచించారు. ఎక్కడైనా సమస్య తలెత్తినపుడు వెంటనే పై అధికారులకు సమాచారం ఇచ్చి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) జె వి. సంతోష్, అదనపు ఎస్పీ (క్రైమ్) లక్ష్మీపతి, అదనపు ఎస్పీ (ఎ ఆర్) వి. సత్తిరాజు, నరసరావుపేట ఇన్‌చార్జి డీఎస్పీ ఎం.హనుమంతరావుతో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి భద్రావతి సమేత భావన రుషి స్వామి వారి 46వ కళ్యాణ మహోత్సవ వేడుకలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** నేటి నుండి 26వ తేదీ వరకు మాచవరంలో శ్రీ బద్రావతి సమేత భావన రుసి స్వామివారి 46వ కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన అధ్యక్షులు పులిపాటి చిన్న భాస్కరరావు తెలిపారు. 22న స్వామివారికి తెల్లవారుజామున 5 గంటలకు మంగళ స్నానము మరియు స్వామివారిని పెళ్ళికొడుకు అమ్మవారిని పెళ్లికూతురుగా అలంకరణ మరియు పూజా కార్యక్రమం 23న కలశ స్థాపన మరియు రాత్రికి గ్రామంలో ప్రభ ఊరేగింపు, 24న స్వామివారికి పూలు రాల్పుట అలాగే గ్రామంలో స్వామివారి నైవేద్య పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. 25న మాచవరంలోని మిషన్ బావి సెంటర్లో బద్రావతి సమేత భావనాలుసి స్వామి వారి కళ్యాణ వేడుకలు స్థానిక కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. అలాగే 26వ తేదీన పద్మశాలి సంఘం వారి ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు . ఈ కళ్యాణ వేడుకలకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని దేవస్థాన అధ్యక్షులు చిన్న భాస్కరరావు తెలిపారు.

## సాల్మన్ కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుంది, మాజీ సీఎం జగన్



**మాచవరం, మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌ను కలిసిన పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన మందా సాల్మన్ కుమారులు మరియదాసు,భిక్షం(ప్రవీణ్), కుమార్తె రాహేలు, పిన్నెల్లి గ్రామస్తులు ఇటీవల టీడీపీ నాయకులు చేతిలో హత్యకు గురైన మందా సాల్మన్ తమ తండ్రిని రాజకీయ కక్షతోనే అత్యంత కిరాతకంగా చంపారని వైయస్ జగన్‌కు వివరించిన సాల్మన్ కుమారులు, కుమార్తె, తమ తండ్రి మరణంతో తమ కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేసిన కుమారులు, కుమార్తె. పిన్నెల్లి గ్రామంలో టీడీపీ గూండాలు, పోలీసులు తమను ఎలా బెదిరించింది, అక్రమ కేసులు పెట్టి వేధించిన తీరును వైయస్ జగన్‌కు వివరించిన సాల్మన్ కుటుంబ సభ్యులు, పిన్నెల్లి గ్రామస్తులు వైఎస్సార్సీపీ క్యాడర్ ఎవరూ భయపడవద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చిన వైయస్ జగన్, అక్రమ కేసులు, వేధింపులపై పార్టీ లీగల్ సెల్ అవసరమైన న్యాయసహాయం అందిస్తుందని వెల్లడి, ప్రభుత్వ దన్నుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, వ్యవస్థలు దిగజార్చేలా వ్యవహరిస్తున్న పోలీసుల తీరును తీవ్రంగా తప్పుబట్టిన వైయస్ జగన్ అని పిన్నెల్లి వైసిపి నాయకులు, సాల్మన్ కుటుంబ సభ్యులు అన్నారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య. కేసు నమోదు

**తాడికొండ మేజర్ న్యూస్:** ఇంటర్మీడియట్ చదివే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన మంగళవారం చోటు చేసుకున్నది. తాడికొండ మండలంలోని రావెల గ్రామంలో నివసించే పట్టెం వీరబ్రహ్మం పద్మాల కుమారుడు పట్టెం సతీష్ 18 సంవత్సరాలు ఈనెల 19వ తేదీన ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లి సాయంత్రం ఆలస్యంగా తిరిగి రావడం తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. అనంతరం వాంతులు చేసుకుంటుండగా గమనించిన తల్లిదండ్రులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం గుంటూరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 21వ తేదీన బుధవారం నాడు మరణించాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్సై జత్యా నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.7.50 కోట్లతో ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** నగరంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని పాత విద్యుత్ కార్యాలయం స్థలంలో రూ. 7.50 కోట్లతో అధునాతన ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏడిఈ సురేష్ బాబు తెలిపారు. బుధవారం ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటికే ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించి టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నగరంలో విద్యుత్ సరఫరా నాణ్యతను పెంచడంతో పాటు ప్రజల విద్యుత్ అవసరాలను తీర్చేందుకే అధునాతన విద్యుత్ ఇండోర్ సబ్ స్టేషన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షునకు

## శుభాకాంక్షలు తెలిపిన పొన్నూరు బిజెపి నాయకులు



**పొన్నూరు, మేజర్ న్యూస్:** పొన్నూరు పట్టణం నందు పట్టణ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ సిన్హా ఎన్నికైన సందర్భంగా పొన్నూరు పట్టణంలో టపాసులు పేల్చి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోవాడ. వెంకట కృష్ణారావు మాట్లాడుతూ బిహార్ నుంచి ఈ అత్యున్నత పదవిని కైవసం చేసుకున్న తొలి నేతగా చరిత్ర సృష్టించిన్న ఘనత ఒక్క బిజెపి కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమం లో గోవాడ. వెంకటకృష్ణారావు కలపాల. శ్రీనివాసరావు, పాతూరి. సోమేశ్వరరావు, గురుబాలు. ఆకాష్ గణేష్, గుడివాడ. పవన్, గోవాడ. గోపినాథ్, కే. సాంబశివరావు, సుశీల్రావు.ఎర్రసాని హైమారావు, నర్సింగం సురేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

## తహసిల్దార్ నాగమలేశ్వరావు



**మాచవరం, మేజర్ న్యూస్:** మాచవరం మండలం లోని ఆకురాజుపల్లి శివారు లోని రేసర్వే జరిగిన గ్రామాల్లో డ్రాఫ్ట్ పాసు పుస్తకాలు బుధవారం పంపిణీ చేయడం జరిగిందని తహసిల్దార్ ఎన్.నాగమల్లేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ కీర్తి సదా స్రవంతి, వీఆర్వో లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మృత్యువుని జయించిన మార్కండేయ మహర్షిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో విజయాలు సాధించాలని, మార్కండేయని ఆశీస్సులు ప్రజలకు అంది ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని పద్మశాలి ప్రముఖులు అన్నారు. బుధవారం పద్మశాలీ మూలపురుషులు, పద్మశాలి కులదైవం మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా మంగళగిరి పట్టణ పద్మశాలియ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి దామర్ల నాంచారమ్మ ప్రాంగణంలోని భద్రావతి సమేత భావనఋషి స్వామి వాళ్ల దేవాలయం నందు జరిగిన జయంతి కార్యక్రమం.. మార్కండేయని చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం అధ్యక్షులు చింతకింది కనకయ్య, ఉపాధ్యక్షులు గుత్తికొండ ధనుంజయరావు, కోశాధికారి గంజి రవీంద్రనాథ్,గంజి చిరంజీవి ,సహాయ కార్యదర్శి లు రామనాథం పూర్ణచంద్రరావు, మునగపాటి వెంకటేశ్వరరావు, వంగర లక్ష్మయ్య, జొన్నాదుల బిక్షారావ్, జొన్నాదుల బాబు శివప్రసాద్, మంద్రు శ్రీనివాస్ కుమార్ ఆకురాతి శంకర్రావు, జొన్నాదుల వరప్రసాదరావు (మనీ) సభ్యులు కొల్లి పూర్ణ, తేడా త్రిమూర్తులు, ఏలే హేమసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణాన్ని పూర్తిచేసుకుని స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

- పేదల పట్ల బాధ్యతలేని కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర రాజధాని పేరుతో కోట్ల రూపాయల స్కాంకు పాల్పడిన చంద్రబాబు నాయుడు
- టాస్క్ ఫోర్స్ కమిటీ అధ్యక్షులు టి జే సుధాకర్ బాబు





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సంస్థాగత కమిటీల నిర్మాణ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం లో భాగంగా బుధవారం నరసరావు పేటలోని పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నరసరావుపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సమావేశంలో పార్లమెంటరీ పరిశీలకులు పూనూరు గౌతంరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టాస్క్ ఫోర్స్ అధ్యక్షులు టీ జె సుధాకర్ బాబు , నియోజవర్గ పరిశీలకులు అంజి రెడ్డి, నాగార్జున యాదవ్ తదితరులు పాల్గొని సమావేశంలో నాయకులను, కార్యకర్త లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశంలో డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ సంస్థ గత కమిటీల నిర్మాణ ప్రక్రియ నెలాఖరు లోపు పూర్తిచేయాల్సిన అవసరం ఉందని, తద్వారా పార్టీని పటిష్ట పరిచి స్థానిక ఎన్నికలకు సిద్ధం చేయాలని అదేవిధంగా రాబోయే ఎన్నికల లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని, నరసరావుపేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయా లని మాట్లాడారు. టాస్క్ ఫోర్స్ అధ్యక్షులు టి జే సుధాకర్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయు డు గారికి పేదలంటే గిట్టదని ,ప్రజల పట్ల బాధ్యత లేని కూటమి ప్రభుత్వము ఈ రాష్ట్రాన్ని పరిపాలి స్తుందనీ, కూటమి ప్రభుత్వం ఆర్థికంగా ఈ రాష్ట్రా న్ని చిన్నాభిన్నం చేసిందని, గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పరిపాలన కాలంలో కులాలని చూడకుండా 38 పథకాల ద్వారా ఐదు సంవత్సరాల కాలంలో 5,56000 కోట్ల రూపాయలను ప్రజలకు డబిట్ ద్వారా ఇచ్చారని ,రాజధాని పేరుతో ఒకే ప్రాంతానికి లక్ష కోట్ల రూపాయలను తీసుకెళ్లి ఒక్క శాశ్వత భవనం కూడా కట్టకుండా అతిపెద్ద స్కాంకు చంద్రబాబునాయుడు పాల్పడ్డారని, ఈ అప్పుగా తీసుకొచ్చిన వేల కోట్ల రూపాయలను కాంట్రాక్టర్ లకు ఇచ్చి కమిషన్ ల రూపంలో రాబట్టుకుంటున్నా దని, ఈ రాష్ట్ర చరిత్రలో ఇది అతి పెద్ద స్కాం అని ఈ సందర్భంగా తెలియజే శారు. అదేవిధంగా పార్టీ సంస్థ గత కమిటీల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని అందుకు సహకరించడానికి మేమందరము మీకు సహకరి స్తామనిఈ సందర్భంగా తెలియజేశారు. పూనూరి గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత కమిటీల నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని పార్టీ నాయకు లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వ బ్రాహ్మణులలో ఘనాపాటి గానాల రామమూర్తి

## విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరు హనుమంతరావు

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** సమాజంలో విశ్వ బ్రాహ్మణులకు సము చితస్థానం వచ్చేలా కృషి చేసిన మహనీయుడు పం డిత్ రావుసాహెబ్ గానాల రామమూర్తి అని విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు కొనియాడారు. రామమూర్తి జయంతిని పురస్కరించుకొని బుధవారం గుంటూరు లోని బ్రహ్మంగారి మఠం దగ్గర ఉన్న ఆయన విగ్రహాన్ని శుభ్రపరచి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పావులూరి మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రం లో ఎమ్మెల్సీగా పనిచేసిన రామమూర్తి విశ్వ బ్రాహ్మ ణులను ఓసీ జాబితా నుంచి బీసీ జాబితాలోనికి చేర్పించి ఆర్థిక, సామాజిక పురోగతికి ఎంతగానో కృషి చేశారన్నారు. 1917లో అఖిలభారత విశ్వకర్మోద్ధారక సంఘాన్ని స్థాపించి విశ్వ బ్రాహ్మణజాతిని జాగృతం చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా విశ్వబ్రాహ్మణులకు అభివృద్ధి అభ్యున్నతికి కృషి చేసిన రామ్మూర్తి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ఐక్యతతో కృషి చేయాలని రానున్న రోజులు విశ్వబ్రాహ్మణుల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పావులూరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వినుకొండ వెంకట సుబ్బారావు, రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధూ వీర బ్రహ్మాచారి, బాపట్ల జిల్లా అధ్యక్షులు ఫణితపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సన్నమూరి శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు కొలకలూరి భారతి, జిల్లా అధికార ప్రతినిధి రవిచంద్ర, రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పూసపాటి సాంబశివరావు, రాష్ట్ర సంఘం సీనియర్ నాయకులు సిరిపురం నాగబాబు, సురేష్ అంజనీ దేవి, లక్ష్మణ్, సాంబశివరావు, రవి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



# రామాపురం ఎంపిటిసి భర్త పై దాడి.తీవ్ర గాయాలు

## తెదేపా కార్యకర్తలే దాడి చేసారని బాధితుడి ఆరోపణ



తీవ్ర గాయాల పాలైన వెంకటరెడ్డి

**దాచేపల్లి, మేజర్ న్యూస్.** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లో వైసిపి కార్యకర్తలపై అధికార పార్టీ నాయకుల దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా బుధవారం నియోజకవర్గం లోని దాచేపల్లి మండలం, రామాపురం వైసిపి ఎంపిటిసి ఆకూరి రాజేశ్వరి భర్త వెంకటరెడ్డి పై అదే గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్తలు దాడి చేసారని ఎంపిటిసి ఆరోపించారు. తెలుగుదేశం నాయకుల దాడి లో వెంకటరెడ్డి కి తీవ్ర గాయాలు కాగా పిడుగురాళ్ల లోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వైసిపి మండల పార్టీ కన్వీనర్ కోట కృష్ణ తెలిపారు. ఉదయం 10 గంటల సమయంలో రామాపురం నుండి మండల కేంద్రం దాచేపల్లి కి ద్విచక్ర వాహనం పై బయలుదేరిన వెంకటరెడ్డి పై గ్రామం వెలుపల ముందే కాపు కాచిన తెదేపా కార్యకర్తలు కర్రలు, ఇనుపరాడ్ లతో దాడికి పాల్పడగా,వారి దాడిలో వెంకటరెడ్డి చేతికి ఫ్రాక్చర్ కాగా కాలు కు బలమైన గాయాలు అయినట్లు ఆస్పత్రి వైద్యులు తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన 10 మంది తెలుగు దేశం నాయకులు గ్రామ శివారులో కారు అడ్డంగా పెట్టి తనపై దాడికి పాల్పడినట్లు భాధితుడు వెంకటరెడ్డి పోలీసులకిచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా వైసిపి కార్యకర్తలు తమ పై దాడి చేశారని,దాడి లో తమకు గాయాలయ్యాయని తెలుగు దేశం నాయకులు ఆరోపించారు. ఈ మేరకు గురజాల ప్రభుత్వ ఆసుపత్రిలో గాయాలకు చికిత్స తీసుకున్నట్లు వారు తెలిపారు. వైసిపి దాడి ఘటన పై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెదేపా నాయకులు తెలిపారు. ఇదిలా ఉండగా వైసిపి నాయకుడు ఆకూరి వెంకటరెడ్డి పై టిడిపి గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ తెలిపారు. ం

# లోపాలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయండి

- పక్కాగా పట్టాదారు పాస్ పుస్తకం అందిస్తాం
- పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహ



**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :** రైతులకు అందిస్తున్న నమూనా పాస్ పుస్తకాలలో తప్పులు, లోపాలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేసి వాటిని సరి చేయించుకోవాలని, పక్కాగా ఉన్న తర్వాత మాత్రమే శాశ్వత పట్టాదారు పాస్ పుస్తకాలను రాజముద్రతో అందిస్తామని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పలుదేవవర్లపాడు గ్రామంలో నమూనా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు సత్తెనపల్లి ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి,,తహసిల్దార్ నగేష్ లో ఉన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ క్షేత్రస్థాయి రెవిన్యూ సిబ్బంది పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆమె నేరుగా రైతులతో మాట్లాడారు. రైతులకు శాశ్వతంగా అందించే పాస్ పుస్తకాలు కోసం ఈ ముందస్తు కసరత్తును ప్రభుత్వం ఏర్పాటు చేసిందని దీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో 379 పట్టాదారు పాస్ పుస్తకాలకు గాను 374 పుస్తకాలను పంపిణీ చేశామని తహసిల్దార్ నగేష్, విఆర్ఓ సుభాషిణిలు తెలియజేశారు. కార్యక్రమంలో డిటి,ఆర్ఐ, స్థానిక రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.